# జలక్రీడలు

# JALAKRIDALU



TEL.2633

Thanjavur Sarasvati Mahal Series No.591

శ్రీః

# జలక్రీడలు

# JALAKRIDALU

by

**Sahaji**

**Edited by**

**D. RAVI,** M.A.,M.Phil.,B.Ed.,B.L.I.S.,
Telugu Pandit,
Sarasvati Mahal Library, Thanjavur.

THANJAVUR MAHARAJA SERFOJI'S

SARASVATI MAHAL LIBRARY
AND RESEARCH CENTRE

THANJAVUR.

2018 Price: Rs.100-00

## BIBLIOGRAPHICAL DATA



| | |
|---|---|
| Title | : JALAKRIDALU |
| Editor | : D. Ravi, M.A.,M.Phil., B.Ed.,B.L.I.S., |
| Publisher | : Director,<br>Sarasvati Mahal Library &<br>Research Centre,<br>Thanjavur. |
| Publication | : 591 |
| Language | : Telugu & Tamil |
| Edition | : First Edition |
| Date of Publication | : 2018 |
| Paper used | : 18.6 kgs. T.N.P.L. |
| Size of the Book | : 21 x 14 c.m. |
| Printing Type used | : 18 & !2 pt. |
| Number of pages | : 128 |
| No. of copies | : 500 |
| Printer | : Sarasvati Mahal Library |
| Binding | : Cardboard |
| Subject | : Nataka |
| ISBN | : 978-93-85343-29-2 |
| Price | : Rs.100.00 |

# வெளியீட்டாளர் முகவுரை

தஞ்சையில் அமைந்து தரணி முழுமைக்கும் அறிவுச்செல்வமாகப் பயன்பட்டுக்கொண்டிருக்கும் அரும்பெரும் நிறுவனம் சரசுவதி மகால் நூலகமாகும். இந்நூலகத்தை அணி செய்கின்ற அரிய சுவடிகளை நூல்களாக சிறப்பான முறையில் பதிப்பித்து வெளியிட்டு வருகின்றது. இலக்கணம், இலக்கியம், சோதிடம், மருத்துவம் முதலிய துறை சார்ந்த நூல்களை இந்நூலகம் வெளியிட்டுள்ளது. இலக்கிய வகையுள் ஒன்றான ஜலக்ரீடலு என்னும் இந்நூல் தற்போது முதல் பதிப்பாக வெளியிடப்படுகிறது.

தஞ்சையை ஆண்ட மராட்டிய மன்னர்களில் மிகச் சிறந்து விளங்கிய இரண்டாம் சகஜி *(கி.பி. 1684 - 1712)* மன்னர் இந்நூலை இயற்றியுள்ளார். இந்நூல் தெலுங்குத்துறையில் D.No.521/M.No. 598, D.No.522/M.No. 599, D.No.523/M.No. 600, D.No.524/M.No. 601, D.No.525/M.No. 602, D.No.526/M.No. 24, D.No.527/M.No. 25 என்ற எண்களுள்ள சுவடிகளைக் கொண்டு பதிப்பிக்கப்பட்டுள்ளது. கோபியர்கள் நந்தவனத்திற்கு குளத்தில் நீராடி விளையாடுவதற்கு வருகிறார்கள். கிருஷ்ணன் கோபியர்கள் நீராடுவதைக் கண்டு, கரையின் மேல் அவர்கள் வைத்துவிட்டுச் சென்ற கோபியர்களின் ஆடைகளை எடுத்துக்கொண்டு புன்னை மரத்தின் மேல் மறைத்து வைத்துவிடுகிறான்.அவர்கள் குளத்தில் இருந்தவாறே கேட்கின்றார்கள். முதலில் தர மறுத்த கிருஷ்ணன் பிறகு அவர்களின் வேண்டுகோளை ஏற்று அவர்களது ஆடைகளைத் திரும்பத் தருகிறான். நிறை வாக கிருஷ்ணனுக்கும் கோபியர்களுக்கும் கந்தர்வ விவாகம் நடைபெறுகிறது. இவ்வாறு கிருஷ்ணன்

கோபியர்களுடன் செய்யும் லீலைகளே இந்நாடகத்தின் கருப்பொருள் ஆகும். இந்நூலை சிறப்பாகப் பதிப்பித்தளித்த இந்நூலக தெலுங்கு பண்டிதர் திரு டி. ரவி அவர்களுக்கு எனது பாராட்டுக்கள்.

இந்நூல் வெளிவரத் தேவையான நிதியுதவி நல்கிய அரசுக்கு என் மனமார்ந்த நன்றியைத் தெரிவித்துக்கொள்கிறேன்.

இந்நூல் நன்கு வெளிவர ஆவன செய்துள்ள சரசுவதி மகால் நூலக நிருவாக அலுவலர் திரு. மா. இராமகிருட்டினன்,எம்.ஏ.,எம்ஃபில்.,எம்.எட்., அவர்களுக்கும், நூலகர் முனைவர் எஸ். சுதர்ஷன். M.A.,B.Lit.,M.L.I.S.Ph.D., அவர்களுக்கும், நூலக அச்சகப் பிரிவினருக்கும், நூற் கட்டுப்பிரிவினருக்கும் மற்றும் நூலகப் பணியாளர் களுக்கும் என் பாராட்டுக்கள்.

இந்நூல் இசை மற்றும் நாட்டியக்கலை ஆர்வலர்களுக்கும் ஆராய்சி மாணவர்களுக்கும், நாடகக்கலை வல்லுநர்களுக்கும் பயன்படும் என்பது திண்ணம்.

தஞ்சாவூர்
15.04.2018

**ஆ. அண்ணாதுரை, இ.ஆ.ப.,**
மாவட்ட ஆட்சித்தலைவர் மற்றும் இயக்குநர்,
சரசுவதி மகால் நூலகம்.

# ముందుమాట

తంజావూరిలో ఆంధ్రనాయక రాజ్య అంతరించిన తరువాత మహారాష్ట్రుల ప్రభుత్వము నెలకొన్నది. ఆ మహారాష్ట్ర ప్రభువులును ప్రియంబడి నాయకరాజులవలెనే మన భాషా వాఙ్మయమును ఆదరించుటవలన చరిత్రలో ఒక అపూర్వ సన్నివేశము వారు యక్ష గానము నెడనే యెక్కువ మక్కువ గలవారగుట యింకొక విశేషము. వారు యక్షగాన కవుల ఆధరించుట యే కాదు స్వయముగా అనేక యక్షగాన ప్రచురణలు ఉపచరించిరి. అట్టి వారిలో ప్రాతఃస్మరణీయుడు శహాజీ. ఇతడు భోసల వంశీయుడు. ఛత్రపతి శివాజీ సవతి తమ్ముడగు ఏకోజికి దీపాంబిక యందు కలిగిన తనయుడు. క్రీ. శ. 1684-1712 సంవత్సరముల నడుమ తంజావూరిని ఏలినవాడు. ఇతడు అపర విజయరాఘవుడు. అతని వలె అతిమాత్ర గీతి సాహితీ ప్రీతిగలవాడు. నాట్యకళా కోవిదుడు. శృంగార శూరుడు, హాస్య చతురాస్యుడు. అతని సాహిత్యమంతయు. ఆ లక్షములకు ప్రమాణభూతముగా నున్నది.

శహాజీ (1684-1712) ఏకోజీ తరువాత నాతనికొమారులు ముగ్గురు క్రమముగా రాజ్యమును పరిపాలించిరి. వారిలోఁ దొలివాడు శహాజీ. ఈ రాజచంద్రుని కాలము తంజావూరు మహారాష్ట్ర రాజ్య భాషావాఙ్మయ

చరిత్రమున సువర్ణ యుగమని చెప్పదగినది. సంస్కృతాంధ్రములందేమి, ద్రావిడభాషయందేమి లెక్కలేనన్ని కృతులీరాజేంద్రుని కాలమున వెలసినవి. కృతికర్తయై, కృతిభర్తయై, అపర భోజుడై విరాజిల్లిన శాహ రాజేంద్రుడు, శ్రీకృష్ణదేవ, రఘునాథ నాయకుల వలే ఆంధ్రులకు చిరస్మరణీయుడు.

శహాజీ మహారాజు పరిపాలన కాలమున ఆంధ్ర భాషావృద్ధి మనకు విస్మయము కలిగించును. ఈ విద్వత్ప్రభుమ రచియించిన ఆంధ్ర గ్రంథములను, పోషించిన ఆంధ్ర కవులను మన వెరిగితిమేని ఈతడాంధ్రాభాషాపోషణకే కేవలము జన్మించినట్లు తలంపవలసియున్నది. మరియు ఈ మహారాజు కాలమును, వాఙ్మయ పరిణామమును తెలుసుకొనుటకు యెంతయేని తోడ్పడుచున్నది. గతాను గతికమగు ప్రబంధ వాఙ్మయము గాక, జాతీయ సారస్వతమునకు సంబంధించిన నాటకములు, యక్షగానములు, ద్విపదలు, గేయములు, శాస్త్రీయ గ్రంథములు మొదలగునవి ఈ మహారాజు కాలమున వెల్లివిరిసినవి. వీనిని మనము పరిశీలించిన, ఆ కాలమున ఆంధ్ర వాఙ్మయము దక్షిణమున యెంత గౌరవస్థానమున నున్నదియు, తెలిసికొని సంతోషించుదుము.

**నాటక కథా సారాంశము**

శ్రీ శాహ మహారాజు ప్రణీతంబైన జలక్రీడలనేడు నాటకమునందు తొలిత యిష్టదేవత ప్రార్థనంబు చేసి సభానాయకాదుల అభివర్ణించి ఈ జలక్రీడలనేడు నాటకము కథా సంగ్రహముగా వినింపించె మార్గం.

గోపికలు అందరు గుంపు కూడుకొని జలక్రీడలాడ శృంగార వనమునకు వచ్చిరి. గోపికలు కొందరు మల్లెలు, ముల్లెలు, విరుజాజులు, చామంతి పూళ్ళతో ఆటలాడిరి. మరి కొందరు కన్యకలు జోడు కూడి పూపాళ్ళు, పసపు పాళ్ళు, కదంబ పాళ్ళ చేత ఆటలాడిరి. గోపికలు స్థలక్రీడ లాటలాడి బడలిక చేత జలక్రీడలాడను ఒకరినొకరు పిలుచుకొందురు. గోపికలు కొలను శృంగారమును కనుకొని కొలను గట్టున వలువలను తీసి గెట్టున ఉంచి జలక్రీడలాడిరి.

గోపికలు జలక్రీడలాడు సమయంబున కృష్ణదేవుడు గోపబాలురతో శృంగార వనమునకు బంతియాటలాడ వచ్చెను. కృష్ణదేముడు వచ్చి కొలనిలో జలక్రీడలాడే గోపకన్యలను చూచి గెట్టు పై ఉంచియున్న వలువలను ఎత్తుకొని ఒక పొన్న చెట్టు పై పొంచియుండు సమయంబున గోపకన్యకలు వచ్చి చాలా తడవాయనని వాళ్ళను పిలువ పప్పుతిమ్మక్క వచ్చెను. పప్పుతిమ్మక్క గోపకన్యకలను ఇంటికి

రమ్మని పిలువగా ఆ కన్యకలు పప్పుతిమ్మక్కతో మేము వచ్చేది లేదనెను.

పప్పుతిమ్మక్క ఇంటికి వెళ్ళి చెప్పిన మోసం వచ్చునని గోపికలు ఇంటికి వెళ్ళడానికి బయలుదేరిరి. ఒక కన్యక గట్టుకు వచ్చి తమ వలువలు కానమని గోపకన్యకలతో తెలుపును. పప్పుతిమ్మక్కను వలువలు కానమని అడుగగా ఆమె నాకు తెలియదనెను. అప్పుడు అందరు వనమందు వెతుకసాగిరి. పప్పుతిమ్మక్క పొన్న చెట్టు మీదనున్న చీరలు కనుగొని సంతోషచిత్తురాల్తై గోప కన్యకలతో తెలిపెను.

పప్పుతిమ్మక్క గోపకన్యకలకు వలువలు జూపె గనక గోపకన్యలు తమ వలువలు గురుతు జూచెటప్పుడు కృష్ణుని కనుగొని లజ్జ చేతను కొలనులో దాగికొనిరి. కృష్ణదేవుడు పప్పుతిమ్మక్క తన్ను చూపిచ్చెననీ కోపం చేతను పొన్న చెట్టు దిగి వచ్చి పప్పుతిమ్మక్క కట్టుక వుండె గంతను తీసుకెళ్ళెను. గోపకన్యకలు కొలనునుండి కృష్ణుని వలువలు ఇమ్మని అడిగిరి. అప్పుడు కృష్ణుడు ఒక్కొక్కరుగా గట్టుక వచ్చి మీ చీరల గుర్తు చెప్పి అడిగితే ఇచ్చెదనెను. అందరు వాళ్ళ చీరల గుర్తు చెప్పి అడిగిరి. అప్పుడు కృష్ణుడు నన్ను పెండ్లాడితేగాని చీరలు ఇవ్వననెను. గోపకన్యకలు ఒక్కొక్కరు మాట్లాడుకొని పెండ్లికి సమ్మతించిరి. అప్పుడు కృష్ణుడు గోపకన్యకల వలువలు ఇచ్చెను.

పప్పుతిమ్మక్క తన గంతను అడుగగ కృష్ణుడు ఇవ్వక పరిహాసము చేయు సమయంబున పప్పుతిమ్మక్క మొగుడైన పుల్యాకుల యెల్లంభట్లు వచ్చి పప్పుతిమ్మక్కని అడిగి జరిగిన కథ అంతయు తెలుసుకొని తరువాత కృష్ణుని అడిగి పప్పుతిమ్మక్క గంతను తీసి యిచ్చెను. నేను గోపకన్యకలను గందర్వ వివాహము చేసుకో పోతున్నాను మీరు కూడ ఉండి గందర్వ వివాహం చేయించవుని అడిగెను. ఈ దినవే శుభదినవుని గందర్వ వివాహం చేయించెను. కృష్ణదేవుండు గోపకన్యకలను గంధర్వ వివాహం చేసుకొని గూడియాడు చున్న సవుయంబున నారద కిన్నర కింపురుషులు దేవేంద్రాది దేవతులు వుంగళాలు పాడిరి.

జలక్రీడలు అను తాళ పత్ర గ్రంథము సరస్వతీ మహాల్ గ్రంధాలయువులో తెలుగు విభాగవున D.No.521/M.No. 598, D.No.522/M.No. 599, D.No.523/M.No. 600, D.No.524/ M.No. 601, D.No.525/M.No. 602, D.No.526/M.No. 24, D.No.527/ M.No. 25 అను సంఖ్యలలో ఉన్నది. ఈ నాటకము తెలుగు, తమిళ అనువాదవుతో ప్రచురించి వెలువడుచున్నది.

ఈ గ్రంథవును అందరు చదివి సద్వినియోగవు చేసుకోవాలని ఆశతో ఈ పుస్తకవును తెలుగులోను, కథసారాంశము తమిళం లోను రాయబడినది. ఈ గ్రంథము సాహిత్య పరిశోధకులకు చదువరులకు, విద్యార్థులకు ఉపయోగపడును.

**జలక్రీడలు** అను పుస్తకమును పరిశీలన (Evaluation) చేసి ఇచ్చిన తంజావూరు తమిళ విశ్వవిద్యాలయ తెలుగు ప్రొఫెసర్ Dr. C. సావిత్రి గారికి కృతజ్ఞత తెలిపెదను. ఈ గ్రంథమును ముద్రించుటకు నాకు అనుమతి నొసంగిన వారు తంజావూరు జిల్లా కలెక్టర్ గారును మరియు గ్రంథాలయ డైరక్టర్ అగు శ్రీ A. అణ్ణాదుర్రై, I.A.S., గారికి నా హృదయపూర్వక వందనములు సమర్పించు కొనెదను. సరస్వతీ మహాల్ గ్రంథాలయ నిర్వాహకులు శ్రీ.M. రామకృష్ణన్ M.A.,M.Phil.M.Ed., గారికి మన: పూర్వక వందనములు సమర్పణ జేయుచు, మరియు గ్రంథాలయ లైబ్రరియన్ Dr.S. సుదర్శన్ M.A.,B.Lit.,M.L.I.S.Ph.D., గారికి మరియు ఈ గ్రంథమును బాగుగా ముద్రించి ఇచ్చిన గ్రంథాలయ డి.టి.పి. మరియు ప్రింటింగ్ విభాగమునందు పనిచేయు వాళ్ళందరికి నా కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

తంజావూరు
05.01.2018

**డి. రవి,**

తెలుగు పండితులు,
సరస్వతీ మహాల్ గ్రంథాలయం.

# முன்னுரை

தஞ்சையிலே சிறப்பு வாய்ந்த கல்விக் கருவூலம் சரபோஜியின் சரசுவதி மகால் நூலகம். அதிலுள்ள பல மொழிப்பிரிவுகளுள் ஒன்று தெலுங்குச் சுவடித்துறை. இதுவரை வெளியிடப்படாத சுவடிகளுள் ஒன்றான "ஜலக்ரீடலு" என்னும் இந்நூல் தற்போது தமிழ் வரிவடிவம் மற்றும் கதைச் சுருக்கத்துடன் பதிப்பித்து வெளியிடப்படுகிறது.

## இரண்டாம் சகஜி (கி.பி. 1684-1712)

இவர் தஞ்சையில் மராட்டிய அரசைத் தோற்றுவித்த ஏகோஜியின் மூத்த புதல்வர் ஆவார். இவருடன் பிறந்தவர்கள் முதலாம் சரபோஜியும் துளஜாவும் ஆவர். தஞ்சையை ஆண்ட மராட்டிய மன்னர்களில் மிகச் சிறந்து விளங்கியவர் இரண்டாம் சகஜி. இவர் கி.பி. 1684 முதல் 1712 வரை 28 ஆண்டுகாலம் ஆட்சி செய்தார். இவர் காலத்தை ஒரு பொற்காலம் என்று கூறலாம்.தஞ்சையை ஆண்ட மராட்டிய மன்னர்களின் வரிசையில் தமது ஆட்சியாலும் திறமையாலும் முதலிடம் வகிப்பவர் இவரே. தாமே ஒரு பெரும் புலவராகவும், இசை மேதையாகவும், நாட்டியக்கலை விற்பன்னராகவும் திகழ்ந்ததால் இவரது அவையில் பன்மொழிப் புலவர்களின் குழாமும், இசை மேதைகளின் சங்கமமும், நாட்டிய வித்தகர்களின் கூட்டுறவும் மிகுதியாக காணப்பெற்றன. இவரது

ஆட்சிக்காலத்தில் வடமொழி, தமிழ், மராத்தி, தெலுங்கு ஆகிய மொழிகளில் ஆற்றலுள்ள பல புலவர்கள் தஞ்சையில் ஒன்றுகூடி அளவளாவினர். தங்கள் தங்களது மொழிகளில் கலை, இலக்கியப் பணிகளை அவர்கள் மேற்கொண்டனர். இவர்கள் மகிழ்ச்சியாகவும், அமைதியாகவும் வாழ்ந்து இலக்கியப்பணிகளை மேற்கொள்ள வேண்டும் என்று மன்னர் கருதினார். இதனால் இவரும் இவரது தாய் தீபாம்பாளும் தீபாம்பாபுரம், திருவிசநல்லூர் என்று வழங்கப்பெறும் சாகராஜபுரம், பாஸ்கரராயபுரம் ஆகிய கிராமங்களை வித்யாதானமாகக் கொடுத்தும், வித்வான்கள் குடியிருக்கப் பல அக்ரஹாரங்களைத் தோற்றுவித்தும் தக்க ஏற்பாடுகளைச் செய்தனர். கர்னாடக இசை, இந்துஸ்தானி இசை, பரத நாட்டியம் போன்றவை தஞ்சை அரண்மனையில் ஆக்கம் பெற்றன. இவரது காலத்தில் இத்துறை இலக்கியங்கள் மலர்ந்த அளவு தஞ்சை மண்ணில் வேறு எந்த அரசர் காலத்திலும் இவ்வளவு இலக்கியங்கள் மலர்ந்ததில்லை.

சகஜி மன்னர் இயற்றிய நாடகங்கள்: 1. கிராத விலாஸமு, 2. கங்கா பார்வதி ஸம்வாதமு, 3. பார்வதி பரிணயமு, 4. வள்ளி கல்யாணமு, 5. ரதி கல்யாணமு, 6. விக்னேச்வர கல்யாணமு, 7. சசி புரந்தரமு, முதலியனவாகும். அவர் இயற்றிய நாடகங்களை தமது சிவசைதன்ய பக்தியை வெளிப்படுத்துவதற்காகவே இயற்றியுள்ளார். மேலேகண்ட தெலுங்குமொழி நாடகங்கள் மன்னர் முன்பாகவே நடிக்கப்பட்டவையாகும்.

இம்மன்னருக்கு முதன்முதலில் பரிசயமான மொழி தெலுங்கு மொழி ஆதலாலே அந்த மொழியிலேயே நாடகங்களை இயற்றியிருக்கிறார்.

சகஜி மன்னர் தமது கிருஷ்ண சைதன்ய பக்தியை வெளிப்படுத்தும் விதமாக 1. கிருஷ்ண லீலா விலாசமு, 2. ஜலக்ரீடலு, 3. ருக்மிணீ சத்யபாமா சம்வாதமு, 4. த்ரௌபதி கல்யாணமு, 5. சதிபதி தான விலாசமு, 6. விஷ்ணு பல்லகி ஸேவா பிரபந்தமு முதலிய நாட்டிய நாடகங்களை இயற்றியுள்ளார். சோழ மண்டலத்தில் உள்ள விஷ்ணு ஆலயங்களில் கோயில்கொண்டுள்ள பல மூர்த்திகளின் பேரிலும் சிருங்காரப்பதங்களைப் பாடி உள்ளார் சகஜி மன்னர்.

ஜலக்ரீடலு நாடக கதைச்சுருக்கம்:

இந்நாடகத்தின் தொடக்கத்தில், சூத்ரதாரன் வினாயகர், சரஸ்வதி, மகாவிஷ்ணு, பரமேச்வரன் ஆகியோர்களை பிரார்த்தனை செய்து ஜலக்ரீடலு என்னும் நாடகம் ஆரம்பிக்கும் விதத்தை விவரிக்கிறான். கோபியர்கள் குளத்தில் நீராடி விளையாடுவதற்கு நந்தவனத்திற்கு வருகிறார்கள். அந்த வனத்திற்கு கிருஷ்ணன் சில கோப பாலகர்களுடன் பந்தாட்டம் ஆடுவதற்கு வருகிறான். அப்பொழுது கிருஷ்ணன் கோபியர்கள் நீராடுவதைக் கண்டு, கரையின் மேல் அவர்கள் வைத்துவிட்டுச் சென்ற கோபியர்களின் ஆடைகளை எடுத்துக்கொண்டு புன்னை மரத்தின் மேல் மறைத்து வைத்துவிடுகிறான். அப்பொழுது கோபியர்களை

அழைத்துவர பப்புதிம்மக்கா வனத்திற்கு கோபியர்களை தேடி வருகிறாள். குளத்தித்திற்கு வந்து விளையாடியது போதும் வாருங்கள் என்று கோபகன்னியர்களைப் பார்த்து பப்புதிம்மக்கா கூறுகிறாள். அதற்கு கோபகன்னியர்கள் வருவதிற்கில்லை என்று மறுத்துவிடுகின்றனர்.

பிறகு ஒரு கோபிகை, பப்புதிம்க்கா வீட்டில் சென்று சொன்னால் விபரீதமாகிவிடும் ஆகவே நாம் அனைவரும் புறப்படுவோம் என்று குளத்தை விட்டு வருகிறாள். குளத்தின் கரையில் ஆடைகள் இல்லாததைக் கண்டு மற்றவர்களிடம் உடைகள் காணவில்லை என்று கூறி அனைவரும் பப்புதிம்க்காவுடன் சேர்ந்து உடைகளைத் தேடுகின்றனர். பப்புதிம்மக்கா உடைகளைத் தேடி வனத்தில் செல்லும்பொழுது புன்னை மரத்தின் மேல் இருக்கும் உடைகளைப் பார்த்து உடைகள் இங்கே இருக்கிறது வாருங்கள் என்கிறாள். அப்பொழுது கிருஷ்ணன் தன்னைக்காட்டிக் கொடுத்த பப்புதிம்மக்கா மேல் கோபம் கொண்டு அவளுடைய ஆடைகளை எடுத்துச்செல்கிறான். கோபியர்களை பார்த்து உங்கள் உடைகளுடன் என் உடையையும் வாங்கிவாருங்கள் என்று பப்புதிம்மக்கா கூறுகிறாள். அதற்கு கோபிகைகள் நாங்கள் எவ்வாறு செல்வோம் நீ சென்று வாங்கி வா என்று கூறுகிறார்கள்.

பப்புதிம்மக்கா கிருஷ்ணனிடம் சென்று கேட்க, அதற்கு அவர்கள் வந்து கேட்டால் தருகிறேன் என்கிறான். கிருஷ்ணன் சொன்னதை கோபிகைகளிடம் கூறுகிறாள். அவர்கள் குளத்தில் இருந்தவாறே கேட்கின்றார்கள். முதலில் தர மறுத்த கிருஷ்ணன் பிறகு அவர்களின் வேண்டுகோளை ஏற்று அவரவர்கள் உடைகளின் அடையாளங்களைக் கூறி வாங்கிக்கொள்ளும்படி கூறினான். அவர்களும் அவ்வாறே கூறி உடைகளை வாங்கிக் கொள்கின்றனர். பப்புதிம்க்காவின் கணவர் புல்யாகுல யெல்லாம்பட்லு அங்கு வர, அவரிடம் கிருஷ்ணன் நான் கோபியர்களை கந்தர்வ விவாகம் செய்யப் போகிறேன், அதற்கு நீங்கள் நல்ல நேரம் பார்த்துக் கூறுங்கள் என்கிறான். அதற்கு அவர் இன்றே நல்ல நாள் என்று கூறி, அவ்வாறே விவாகம் செய்து வைக்கிறார். இவ்வாறு கோபகன்னிகைகள் கந்தர்வ விவாகம் செய்துகொள்ள தேவர்கள், கின்னர்கள், கிம்புருஷர்கள், நாரதர் முதலானோர் மங்கள கீதம் பாட இனிதே இந்நாடகம் நிறைவுறுகிறது.

ஜலக்ரீடலு என்னும் இந்நூல் D.No.521/M.No. 598, D.No.522/M.No. 599, D.No.523/M.No. 600, D.No.524/ M.No. 601, D.No.525/M.No. 602, D.No.526/M.No. 24, D.No.527/M.No. 25,என்ற எண்களுள்ள சுவடிகளைக் கொண்டு பதிப்பிக்கப்பட்டுள்ளது.

**நன்றியுரை:**

இந்நூலைப் பதிப்பிக்க ஆணை வழங்கிய மாவட்ட ஆட்சித் தலைவர் மற்றும் சரசுவதி மகால் நூலக இயக்குநர் ஆ. அண்ணாதுரை, இ.ஆ.ப., அவர்களுக்கும், நூற்பணியினைச் செவ்வனே நிறைவேற்றிடத் துணைபுரிந்த நூலக நிருவாக அலுவலர் திரு. மா. இராமகிருட்டினன், M.A.,M.Phil.M.Ed., அவர்களுக்கும், இந்நூலை நுண்ணாய்வு செய்து கொடுத்த தமிழ்ப் பல்கலைக்கழக தெலுங்குத் துறைப்பேராசிரியர் முனைவர் C. சாவித்ரி அவர்களுக்கும், இந்நூலக நூலகர் முனைவர் எஸ்.சுதர்ஷன், M.A.,B.Lit.,M.L.I.S.Ph.D., அவர்களுக்கும், இந்நூலினைச் சிறப்பாக அச்சிட்டுத்தந்த நூலகக் கணினிப் பிரிவினருக்கும், நூற்கட்டுப் பிரிவினருக்கும் மற்றும் ஏனையோருக்கும் என் நன்றியைத் தெரிவித்துக் கொள்கிறேன்.

தஞ்சாவூர்
*12-01-2018*

**டி. ரவி,**
தெலுங்கு பண்டிதர்,
சரசுவதி மகால் நூலகம்,
தஞ்சாவூர்.

శ్రీః

# జలక్రీడలు*

జయ దేవకిపుత్ర జయ దివ్యనుతిపాత్ర
జయ కృష్ణ సుచరిత్ర జగన్మిత్ర
జయ శుభావహగాత్ర జయ జగాత్రితిసూత్ర
జయ భాను శశి నేత్ర జయ జితా మిత్ర 1

వేణునాద విలోల విభుధ సన్నుత లీల
చాణుర మద జాల శాసనాభీల
భాణ భంజన శీల ఫావన గుణవాల
విణావముని విశాల వినయానుకూల 2

వివుత భీకర శౌర్య వేదాంతనుత చర్యయేమి
వినుత గుణధూర్య యదు వంశవర్య
కవు నియ్యు గాంభీర్య కాంచనా చలధైర్య
విమల మానసధార్య వినుత సౌందర్య 3

**గౌళ రాగం – త్రిపుట తాళం**

శరణు శరణు జగద్విధాయక శరణు శ్రీహరిసాయకా
శరణు శరణు శుభ ప్రదాయక శరణు గిరిజా నాయకా 1

---

* D.No. 522/M.No. 599

వారణాసుర మద విదారణ దారుణాఘ విదారణ
చారణస్తుత భువన కారణ సాధుసుభధ విచారణ 2

నిజపదాస్తుత పూత వాసర నిఖిల దివిజాగ్రసర
రజని రమణ కళా విభాసుర విజిత మత్తమహాసుర 3

సర్వసంభృత చరణ కింక్కర గర్వితారి భయంక్కర
పార్వతి హృదయేశ శంక్కర భవహర క్షేమంక్కర 4

**రాగం - గుమ్మ కాంబోది - ఆది తాళం**

మహిషాసుర మర్ధినితే మంగళం
నిత్యమహిత శ్రీ వర్దినితే మంగళం ॥ పల్లవి ॥

అకళంక్క ఖేలనాయై యతిలోక పాలనాయై
మకరాంక్కలాల నాయై మంగళం 1

ప్రణుత సంతోషితాయై భవ్య సంభాషితాయై
మణిగాణా దూషితాయై మంగళం 2

అహివైరి సేవితాయై హరిభావా భావితాయై
మహితా సంభావితాయై మంగళం 3

శాహజేంద్ర పూజితాయై సజ్జన దిజితాయై
మహిమా విరాజితాయై మంగళం 4

**సూ.వ.** అవురా ఈ విధంబున నాట్యరంభవు జేసిన తదనంతరంబున జలక్రీడలనేటి నాటకంబు నందు తొలుత విఘ్నేశ్వరుని ప్రార్థన జేసే మార్గం.

**శ్లోకం॥** లంబోధర సర్వవిద్యా లంబోధర హసన్ముఖః
బంధురస్తిత్య సుగుణైర్భంద్ధరస్తు భవన్మదే.

**సూ.వ.** ఈ విధంబున యా విఘ్నేశ్వరుని పాద పద్మములకు వందనవాచరించి ఆ తదనంతరంబున యేవిధాన వంటెను.

**శ్లోకం॥** నృత్యాకార గత్రైః కరాబ్జ వలనై స్థాలాయితః
కంకణ ప్రక్వాణై శృతి తాంగత్రై మూర్ఖ వలల్లోలంబ మాలరుత్రైః
వినాయాత్రై వృుదుగితిభిః పరవశాం నాళిజ నాక్కురుతీ
వాగ్దేవి వదనాంబు జేసి నివసింతు శ్రీ శాహపృద్వీపతే.

**సూ.వ.** ఈ విధంబున సరస్వతి దేవి పాదపద్మవులకు వందన వాచరించి యాతదనంతరంబున యేవిధాన వంటెను.

**శ్లోకం॥** వందే తందే వందేవరసురవ పటలి మౌళి
మాణిక్యాదిప శ్రేణి నిరాజిత శ్రీ చరణ
సరసిజ ధ్యాన యోకాధి బాజాం

భక్తైనా మీప్సితాద్యా వలన పట్టు
చతు జడలు శోభాంచిత శ్రీదేవం.

**సూ.వ.** ఈ విధంబున శ్రీ మహావిష్ణువు పాదపద్మములకు వందనం మాచరంచి యాతదనంతరంబున యేవిధాన వుంటెను.

**శ్లోకం॥**చండ స్తాండవ కాండశౌండ మహిమా
శుండాలకుం డోన్న మశ్చండాడుడ్డషి చండ
భాండ విహారత్కుండల్య ఖండ శ్రేయె
తండుర్దండిత చండ డిండిమముఖో
డిండిరషండేర్వహత్కాండేర్మండిత
గండ మండల జట ఖండోస్తు చండిపతి.

**సూ.వ.** అపురా ఈ విధంబున పరమేశ్వరుని పాద పద్మములకు వందనం మాచరంచి యా తదనంతరంబున యేవిధాన వుంటెను.

**నాంది ద్విపద॥**

ఏశ్రీ కామిని నాదజితరిపు యూధ
రాకేందు సమవక్ర రాజీవనేత్ర
కనకాద్రి సమధైర్య కల్యాణ చర్య
వననిధి గంభీర వైభవధార
పాకశాసన మిత్ర భవ్యనుత్ర శ్రీకరగుణ.

సాంద్ర శ్రీరాకేందు చంద్ర నీకు నే మ్రొక్కెద
నెమ్మదితోను నా కాళిదాసాదులకు కవితలకు
నొప్పజేసి శ్రీకృష్ణ నీవు చేయు శృంగార లీల
నాటకంబగును నవరసంబులను మేటిగా
రచియింతు మేదినిలోన.

**సూ.వ.** అవురా ఈ విధంబున శ్రీ శాహమహారాజు ప్రణీతంబైన జలక్రీడలనేడు నాటకము నందు తొలుత యిష్టదేవతా ప్రార్థనంబు జేసి సభానాయకాదుల అభివర్ణించి యీ జలక్రీడలనేడు నాటకము కథా సంగ్రహముగా వినుపించే మార్గం.

**ద్విపద ॥**

గోపిక లెల్లను కుంపు గూడుకొని
యేపున జలక్రీడలింప్పొంద నాడ
వచ్చుటయును తమ వలువలు దీసి
అచ్చుగా గెట్టున అమర నుంచు టయు
చిన్ని కృష్ణుండు వచ్చి చీరలెత్తు కొని
పొన్నపై యుండుట పూబోణులపుడు
వలువలు యడుగుట వనజలోచనుడు
పిలిచి చీరలొసంగి పెండ్లాడుటయును
అనియెడి కథలచే నమరి వేడుకను

ననుపొంద జలక్రీడ నవ్య నాటకము
పనువడి యానంద భరితుండై చాల
ఘనుండు శాహేంద్రుండు గావించె భువిని
సరస సత్కవి వరుల్ సన్నుతి సేయ
ధరణిలో నాచంద్ర తార్కాముగాను.

**సూ.వ.** అవురా యీ విధంబున యీ రీతి భూరిగుణోదార
మేభాషాది భూషితంబగు శ్రీ శాహమహారాజ ప్రణీతంబైన
జలక్రీడల నేటి నాటకంబు నందు తొలుత విఘ్నేశ్వర
ప్రార్థన సేయంగా విఘ్నేశ్వరుండు వచ్చె మార్గం.

**ద్విపద॥** పాశాంక్కుశంబులు పరంగ హస్త
ముల భాసలై కనక ప్రభలు విలశిల్ల
పొసగ లంబోధరంబున నాగవితతి
ఆ సమయాన కాంతితొ నాడుచుండ
గ వలనొప్పు మూషిక వాహనంబెక్కి
వెలయు విఘ్నేశ్వరుండు వేడ్కతో వెడలె.

**సూ.వ.** ఈ విధంబున విఘ్నేశ్వరుండు వచ్చే మార్గం.

**దరువు – మాతృక రాగం – ఆది తాళం**

ముదమున కుండలముల రుచుల
మరగ యిద వెడలెను విఘ్నేశ్వరుండిపుడు 1

కర్ణతాళవములు కదలగ నల్లన స్వర్ణ
నిభుడు గణపతి తగవచ్చెన్ 2
మూషిక వాహనమున నొప్పుచు
శుభవేషుండు వెడలెను విఘ్నేశ్వరుండు 3
తన లంబోదరమున ఫణులాడంగ
ఘనతను వెడలెను గజముఖుండిపుడు 4
మోదముతో గణముఖ్యులు గొలువంగ
మోదక హస్తుడు ముదమున వెడలెన్ 5

**సూ.వ.** ఎవరోయి భాగవతులు విఘ్నేశ్వరుండు వచ్చి ఎంతో సమయమాయెను పూజ చేసేటందుకు పూజకున్ని పిలిపించరోయి.

**భా.వ.** ఆలాగుననే పిలుపిస్తున్నామోయి. ఓరి పూజారివాడు ఎవళ్లూ.

**పూజారి వ.** యేమయ్యా ! యేమయ్యా !

**సూ.వ.** నీకేమి పైత్యం పట్టెనో లేక పోతే కండ్లు కనవడవో యింత సేపు విఘ్నేశ్వరుడు వచ్చి వుండగాను పూజసేయక దొంగవలె గుడి వెనక దాగికొని ఉన్నావు.

**పూజారి వ.** స్వామి నామీద ఇంత కోపమేంటికి నేను ఉదయాననే స్నాన సంధ్యావందనములు తీర్చుకొని ఆవు పోసనం చేసి ఉదయమ్మైన రెండు జాములకే వచ్చి కాచుకో ఉన్నాను. పూలసరులు కట్టే పండారాన్ని అడగండి అట్ల

నేను స్వామికార్యమందు అట్ల తప్పిదముగా నడచుకొనేది లేదు. ఇంకాను పరిచారకుండు రాలేదు కాబట్టి సుబ్రమణ్యా స్వామి సన్నిది గుడి వెనక వున్నది. గనుక ఆ సన్నదిని పని చేస్తా వుంటిని.

**సూ.వ.** మంచిది అట్లనా యెవణ్ణా పరిచారకున్ని పట్టుకోరార!

**ఒకానొకని వ.** స్వామి ఇదిగో పరిచారకుండు ఉదయమెై పది ఘడియల పర్యంతవమున్ను స్నానవమును లేక సంధ్యాను లేక పసరంవలె పడి నిద్రబోతానుండెను దేవరా !

**సూ.వ.** మంచిది వీన్ని తన్ని పంద్రెండు రూకలున్ను అపరాధం తీ శిక్షణములో తిరుమంజనము నైవేధ్యం మొదలైనవి అవుర్చువమనర.

**ఒకానొకని వ.** అయ్యా ఆ రీతుగానే పంద్రెండు రూకలు అపరాధం తీసుకొంటిని నేడు మొదలుగాను స్వామి కార్యమందు తారువూరు చేయలేదు. జాగ్రత కలిగి ఉండునని అడుకొంటున్నాడు నాకోసరం వీన్ని కావలి సేయు వద్దు స్వామి.

**సూ.వ.** మంచిది క్షణములో పూజ చేస్తా. లేక పోతే నన్ను శిక్షించండి.

**ప.వ.** స్వామి వంంచి బుద్ధి ఓరో కురుకులె నవెమ్మడ ప్రాణనొక్కకొండు వందు విట్టరె తిరువంంజనం వొడ్డైక్కల ముట్టుకళే నైవైద్యం యెల్లాం ఆ యిరుక్కుదు పూజై పణ్ణుం.

**అర్చక.వ.** అనేను మొదలు తమిళనాడె వందనం తెలుంగన్ ఆనపడియునాలె దాని పెశడ.

**ప.వ.** అయితే వంంచిది గురుక్కలు పూజ చేయువయ్యు పూజాద్రవ్యాలంత్తానం వచ్చింది. విఘ్నేశ్వరుణ్ణే గురుక్కళు పూజ చేసేది.

విఘ్నేశ్వరాయు నవుః షోడశ విధవుపచారా
పూజాంసవుర్పయామి విఘ్నేశ్వరాయు నవుః
నృత్య గీత వాద్య వువధారయు.

**పూ.వ. :** అయ్యు విఘ్నేశ్వరునికి పూజ ఆయనే విఘ్నేశ్వరుడు నేటి పూజకు చాలా సంతోషపడి తాండవ వూడుంతున్నాడు. వేంవు వూ ఇండ్లకు పోంయి వచ్చేవు.

**వుణియుగాణి వచనం :** నేడు మొదలు కొని యిన్నాళ్లవలె తారుమారులు సేయకనే నడుచు కొంటె బాగుండును. లేక పోతే మీ ప్రాణాలకు వుుప్పు వచ్చును. నిన్నటి వరకున్న మణియగాణి జాలం చేసినట్లు నా ముందర నడిచిన నా స్వరూపం చూపిస్తా పొండి.

**కురుక్కళు మొదలైనవారి వచనం :** మంచి బుద్ధి స్వామి.

**సూ.వ.** అవురా ఈ విధంబున విఘ్నేశ్వరుండు వచ్చి సకల విఘ్నాములను నివారణం చేసిన తదనంతరంబున శ్రీ శాహమహారాజు ప్రణీతంబైన జలక్రీడలనేటి నాటకంబునందు గోపకన్యలు శృంగార వనంబునను జలక్రీడలాడ వస్తున్నారని హెచ్చరికా తెలువ గొల్లవాడు వచ్చె మార్గం.

**దరువు - మూత్రక రాగం - ఆది తాళం**

నల్ల కంబళి తన నడువమున జుట్టుకొని
చిన్న కొలను చేత జివ్వుచు నుదుటను
తెల్లని నామము తీరున మెరయుంగ
మెల్ల మెల్లనె వచ్చె గొల్లవాడిప్పుడు.

**సూ.వ.** భాగవతుల్లార మనం ఆడి పాడే స్థళమందు ఎవడో ఒకడు పట్టెనామాలు బెట్టుకొని వచ్చి వికృతాకారం గాను నిలుచున్నాడు వీడెవ్వడని అడకరోయి.

**గొల్ల వచనం:** అబ్బా మిమ్ము జూస్తే పిశాచాలవలె నుంది. మాట్లడెటందుకు నాలుక తొఱ్ఱపడుతుందని వెరచి నాయందుప్రెముక్కెది.

**సూ.వ.:** ఓరి వెర్రివాడా మేము పిశాచములు కాదుర కీర్తనములు చేసే భాగోతులము నీ వెవరు నీ పేరేమి నీవు వచ్చిన కార్యమేమెూ నాతో చెప్పర.

గొ.వ. : గోపకన్నలు జలక్రీడలాడ వస్తున్నారు అందు కోసరం శృంగార వనవుంతాను ముస్తీపు జేసి కొలను చుట్టి చూచి రవ్మన్నారు.

సూ.వ. : వుంచిది నీ వట్లగే చూచి గోపకన్యలను పిలుచుకోరారా.

సూ.వ. : అవురా ఈ విధంబున గొల్లవాడు వచ్చి హెచ్చరించిన ఆ తదనంతరంబున గోపకన్యలు జలక్రీడలాడ వలసి శృంగార వనంబునకు వచ్చె వూర్గం.

ద్విపద : శృంగారవములను రాజిల్లుచు మేన
బంగారు సొవ్ములు బాగుగా బెట్టి
తొలి వొందనుదుటను తిలకంబు దిద్ది
వెలయుంగ జడనిండ విరిసరుల్ దాల్చి
గురుతరణంబగు గబ్బిగుబ్బల మీద
సరసంబ్బుగా హరిచంధన వులది
కలయుంగ రత్నాలకమ్మలు వింతగ చెవుల
తళతళ మనుచు కాంత్తులీన
కంకణంబులు తవు కరవుల యందు
పొంకంబుగా బూని పూబోణు లిపుడు
నిటుగా చను గట్టు నిగ నిగ మెరయు

కాటుక కన్నుల ఘనతతో దీర్చి
అలరంగ జలక్రీడలాడ కన్యకలు
చెలువొంద వెడలిరి చిత్రంబు మీరా.

**సూ.వ.** ఈ విధంబున గోపకన్యకలు శృంగార వనంబునకు వచ్చె మార్గం.

**దరువు - మాతృక - ఆహిరి రాగం - ఆది తాళం**

కనక భూషణములెల్ల దనరంగ గోపకన్యలు వెడలిరి వేళ
మనసిజు శరములని జనులు కొనియాడంగా వెడలిరి వేళ

**దరువు - మాతృక - రాగం - ఆది తాళం**

గోప కన్యలు వెడలిరి కులుకు మీరను
బెళుకు చూపులను వింత సోబగు దెరను 1
యెపున పయ్యెద కొంగులింత జారను
వింతను రూపములు రంభాదుల రూపు గెరను 2
అందెలు ఘల్లు ఘల్లని అతిశయిల్లగా
యిందు ముఖులు ముదమంది కొల్వగా 3
అందమున నెమ్మెన చెలు వొందు చుండగా
పొందుగ కస్తూరి బొట్టుపొలుపు మీరంగ 4
బాగైన గబ్బి గుబ్బల పైయ్యద జార
సోగైన కన్నుల మీర సోబగు ద్యార 5

నాగరికమ్మైన నడల నయమము మీర
వేగమే వచ్చిరిపుడు వింత మీర 6

సూ.వ. అమరా ఈ విధంబున గోప కన్యలు శృంగార వనంబునకు వచ్చి ఆ శృంగార వన వైఖరిని పక్షి జాతుల యొక్క రవళిని కనుంగొని మధుమాస వర్ణన వర్ణించె మార్గం.

ద్విపద :

మానినులార యీ మధుమాసమందు
పూని వృక్షంబులు పుష్పించి నదియు
చెలువైన లతలెల్ల చిగిరించి నదియు
అళులు ఝుమ్మనిచల గాడుచున్నదియు
మగలెడ బాసిన మగువల వెంట
తెగడుచు మదనుండు తిరుగుచున్నాండు
కట్టెండ చేత వేగంబె బడలికలు పుట్టుచున్నది
చాల పొందుగా నేడు యీయడ తాప ముదిర
యిక జలక్రీడ లాడ బోదమురారే వేగంబుగాను.

సూ.వ. అమరా ఈ విధంబుగా పలికిన గోపకన్యక వాక్యంబులు విని ఆ గోపకన్యలలో ఒక గోపకన్యక ప్రత్యుత్తరంబుగా పలికెన మార్గం.

**గో.వ.** వినవే అళివేణి వినవే అంబుజపాణి వెనక జలక్రీడ
లాడుదాం గాని ఇప్పుడు వనమందు పూచిన పువ్వులు
తీసుకొని స్థళ క్రీడలాడుతాం రారే !

**సూ.వ.** అవురా ఈ విధంబున మధు మాస వర్ణన వర్ణించిన
వార్లై ఆ గోపకన్యకలు  ఇద్దరుగా జోడు గూడి మల్లెలు
మొల్లలు విరువాజులు చామంత్తెలు చంపకములు
పుష్పాలు సన్న జాజులు బొడ్డు మల్లెలు సకలమైన
పుష్పజాతుల చేతను స్థళ క్రీడలాడే మార్గం.

**దరువు।। మాతృక రాగం** **ఆది తాళం**

గురుకుచని గొప్ప కొప్పుననే మల్లె
విరులను నించెద సరసముగాను 1

సరసిజ నయనని చక్కని మోమున
మురిపమున తామర పువ్వుల నేసెదనే 2

**మరొక కన్యక వచనం–**
ఇందువదన నేనిపుడు నీజడ యందు
పొందుగ సంపెంగి పువ్వుల నేసెదనే 3

**కన్యక వచనం-**

మందయాన మీ మంచి నెన్నదు రందు
పొందుగా బొండు మల్లి పువ్వుల నేసెదనె 4

**మరిద్దరు గోపకన్యకల వచనం-** వినవే చెంచులాక్షి వారిద్దరు
జోడు గూడి మల్లెలు మొల్లలు విరువాజుల చేత నాడిరే
మన మిద్దరం జోడుగూడి పుప్పొల్లు పసప్పొళ్ల
కదంబవము గందపు పొళ్ళ చాత నాడుదాము రావే.

**మరొక కన్యక వచనం-** మహా సంతోషమాయను ఆరీతిగానే
ఆడుదాం రావే అంబుజాక్షి.

**సూ.వ.** అవురా ఈ విధంబుగా ఇద్దరు కన్యకలు జోడు గూడి
పుష్పజాతులతో ఆడిన ఆ తదనంతరంబున మరిద్దరు
కన్యకలు జోడు గూడి పుప్పోళ్ల పసప్పోళ్ల కదంబ
పొళ్ళ చేత నాడే మార్గం.

**దరువు॥ మాతృక రాగం - అట తాళం**

చెంచలాక్షిరో నేను సారెకు నీనెమ్మన మంచి
గందపు పొడి చాలా నించెదా యిదిగో పొంచ్చెద 1

**మరి ఒకతే వచనం-**

ఉల్లమలరుగాను ఉవిద్యాని గుబ్బలందు
అల్లనా పసపుపొళ్లు మెల్లనె నేను చల్లెనె. 2

**మరొక్కతే వచనం-**

భాసురాంగిరో చూడవే బాగైన నీ కొప్పున

భాసుర మైన పుష్పాల్ల వేసేద కేక వేసేద. 3

**మరొక్కతే వచనం-**

గుర్తుగా కదంబవమున కూర్చిన పొళ్ల నీ మీద

మెరవడిగా జల్లెదనే బిరుదుగా నే నరుదుగా. 4

**గోపకన్యకల వచనం-** వినరే కన్యకా మణులార స్థలక్రీడ లాడి చాలా బడలికాయను జలక్రీడలాడ పోదాము రారే .

**సూ.వ.** అవురా ఈ విధంబుగా గోపకన్యకలు కొంత తడవు స్థళ క్రీడలాడిన వార్ల బడలికే చేతను జలక్రీడ లాడను ఒకరికొకరు పిలుచుకొనే మార్గం.

**దరువు। మాతృకళ రాగం - ఆది తాళం**

అళివేణి రావే రాయాస గమనరావే

హంసగమనరావే జలక్రీడలాడుదాము 1

చిలుకల కొలికిరావే చిత్తరు బొమ్మ రావే

జలక్రీడ లాడుదాము 2

కులుకు మిఠారి రావే కోకిల
వాణి రావే జలక్రీడ లాడుదాము 3
జలజనయన రావే చంద్రవదన రావే
జలక్రీడ లాడుదాము 4
మలయు జగంది రావే మరువంపు
మొలక రావే జలక్రీడ లాడుదాము 5

**కన్యకల వచనం-** ఓ యమ్మ ఆరీతు గానే జలక్రీడలాడ పోదాము రారే.

**సూ.వ.** అవురా ఈ విధంబున గోపకన్యకలు ఒకరికొకరు పిలుచుకొన్న వార్లై జలక్రీడలాడె టందుకు కొలను జూడ వచ్చె మార్గం.

**దరువు। మాతృక రాగం - ఆది తాళం**

గోప కన్యలెల్ల గూడి కులుకు గుబ్బలుల్ల
సిల్ల యెపున వచ్చిరి హోయిలుగా కొలను
జారంగ యెలనంగా లెల్లను జూడంగా.

**సూ.వ.** అవురా ఈ విధంబున గోపకన్యకలు కొలను జూడ వచ్చిన వార్లై ఆ కొలను శృంగారంబు కనుకొని వర్ణించె మార్గం.

## గోపకన్యకల

**దరువు।  మాతృక రాగం - ఆది తాళం**

జలజవనె వదనవము చలరెంగంగా
వేంటి కలువలనె కనుగవ కాంతులీనగను 1

అళులనె నెరికురులు అతిసయిల్లంగా
అలలనెడి వళులు అందవము మీరగాను 2

జక్కువలనే చన్నులుమిక్కిలి దనర పెక్కైన
సైకతవములనె పిరుదులు వెలయంగాను 3

చెలువైన పుప్పోళ్లానెడి వలువ వేంటి వెలయంగా
జలపక్షుల రవళనేడి పలుకులు మెరయంగాను 4

ఆ కంజవముల పత్రవములను పళ్యారవముల శ్రీకర
క్షత్రవములను చెలు వొప్పను నునిచి ఈ వేళ 5

కొలను దేవత మన కెదుర్కొనితనతోన
జలక్రీడ లాడ రమ్మని చందాన మన్నది చూడరె 6

**మరొక గోపకన్యక వచనం-** వినరే ఓ యమ్మలార యక్కలార ఇంత శోభితంగా నుండేటి కొలనులో మన వలువలు దీసి గెట్టున ఉంచిన వార్లవెపై శీఘ్రుంగాను జలక్రీడ లాడుదావేం.

**మరొక గోపకన్యక వచనం–** ఓరి గొల్లవాడ మేము జలక్రీడ లాడవలసింది నీవు దూరంగాను వుండుకొని మొగ వాండ్ల నెవరిని రానియ్యకురా.

**గొల్ల వచనం–** అమ్మ అమ్మ నేను గూడా జలక్రీడలాడ వచ్చెదను.

**గోప కన్యకల వచనం–** ఛీ వెఱ్ఱి వాడ మేము కోకలు విడిచి గట్టున నుంచి జలక్రీడలాడె చోటను మొగ వాండ్లు ఎవరున్న ఉండరాదు దూరంగాను పోయి వుండర.

**గొల్ల వచనం–** మా బాగు నాకు వంచన చేసేది మొరగాదు మీరు ఎక్కడ పోయి వుండ మంటెను ఆడ నుండెదను.

**సూ.వ.** అవురా ఈ విధంబున గోపకన్యలు వలువలు దీసి గెట్టున ఉంచిన వార్లై కొలనిలో దిగి జలక్రీడలాడె మార్గం.

**దరువు। మాతృక రాగం – అట తాళం**

కన్యరో నీ చిన్ని చన్నుల మేలైన
వన్నీరు జల్లెద బాగు మీరంగాను 1

**మరొకతే**

సన్నుతాంగిరో నీ చిన్న నని మేనునన
వన్యవసంతవము వగగా జల్లెదనె 2

**మరొకతే**

పల్లవ పాణిని బాగైన మోమున
మెల్లనె పూతేన జల్లెదనే యిపుడు 3

**మరొకతే**

మొల్ల సుగంధిని వాలు కన్నుల
యందు చల్లని జలములు చల్లెద నిపుడు 4

**సూ.వ.** అవురా ఈ విధంబున గోపకన్యకలు జలక్రీడలాడు చుండు సమయంబున అంతట నావలీ కధా సంవిధానం బేవిధానంటెను శ్రీ కృష్ణదేవుండు గోపాలకుల కూడి ఓకానొక రమ్యప్రదేశంబున ఆడవచ్చే మార్గం భేవిధాన మంటెను.

**వృత్త పద్యం**

మెలగు వొర కండెపై మిన్నలు దెర
మయూర పించమున్ నిలపయొదర
వర్ణముల నెంచ్చగ మించగ మేనికాంతులన్
బాలుల గూడి జాలములు బాగుగా జేయుచు
నంద బాల గోపాలుండు వచ్చె గోప వర
బాలుల కూడు కొనుట లాడంగను.

**సూ.వ.** అవురా ఈ విధంబున కృష్ణదేవుండు గోపాలుల గూడుకొని ఒక ప్రదేశంబునకు ఆడ వచ్చె మార్గం.

**దరువు। మాతృక రాగం - ఆదితాళం**

వింతగా రత్నాల కొండ చేతను నెమలి
పింఛము ఎంతయు తేజరిల్లంగ సంతసమున
పంతము మీర గోపాల బాలకులు
గొలువగ ఝుంతరికిట ధిమికిట తక దళాంగు
ఝెను ఝెను ధణ తకయని యాడుచు 1

కనకమయమాయి నా భూషణములు
దినకరకోటి తేజుండు దేవ దేవుండు
వనజ లోచనుండే శోద తనయుండైన
శ్రీకృష్ణుడు ధణ ధణ ధిమి ధిమి
ఝెను ఝెను ధణ తళాంగు
ధిమికిట తకయని యాడుచు 2

**దరువు। మాతృక రాగం - అట తాళం**

ముందుగా పాదములందును
రత్నాల అందెలు మువ్వలును
పొందుగ మ్రోయ గోవిందుడు
వింతగ ధిందిమి ధిమి ధిమి యనుచు
ఆడెనే చూడరే గోవిందుడు 1

నంద నందనుడు గోవిందుండు మోమున
మందహాసము మీరంగా పొందుగ మోలనున్న
మువ్వలు మ్రోయంగ ధంధణం ధణధణ యనుచు
ఆడేనే చూడరే గోవిందుండు ఆడేనే చూడరె. 2

**సూ.వ.** అవురా ఈ విధంబున శ్రీకృష్ణదేవుండు వచ్చిన వాడై
గోపాలులను చూచి ఆడపిలిచె మార్గం.

**దరువు। మాతృక రాగం - ఆదితాళం**

ఆడుదాము రారోయి గోపాలులార
రారోయి మనమందరమును గూడు కొని
వేడుక మీర యిప్పుడు వింత వింతగ
చెలరేగి ఆడుదాము.

**గోపాలుల వచనం.** ఆ రీతి గానే ఆడుదాం రారా కృష్ణ.

**సూ.వ.** అవురా ఈ విధంబున కృష్ణుడు చెలుల కూడి జెడు
గుడు, కన్నార్చు, అన్యపండు మొదలైన ఆటలాడిన
వాడై తరువాతను పందాడే మార్గం.

**దరువు। మాతృక రాగం - పంచఘాత మత్యం**

మేలు ఒకటి రెండటంచు మేటి గోపాలుల కూడి
బాలగోపాలుండు వింతగ పందాడెనే గోవిందుడు 1

మందహాసములరగాను ముందుగ
సరి బాలకులను పంది మిమ్మనుచు
కృష్ణుండు పందాడేనే గోపాలుండు 2

**కృష్ణ వచనం.** ఓరి గోపాలకులార పందు దూరాన పారి పోయే గదరా వెదకి ఎత్తుకోరండ్ర.

**ఒక గోపాలుని వచనం.** ఓరి కృష్ణా నేను పోయి యెత్తుకో వస్తున్నారా.

**సూ.వ.** అవురా ఈ విధంబున కృష్ణుండు పందూ యెత్తుకో రమ్మనగా ఒక గోపాలుడు పోయి పందెత్త పోయిన చోట ఒకానొక వింతకని వచ్చి శ్రీకృష్ణునితో తెలిపె మార్గం.

**గోపాలుని వచనం.** వినరోయి కృష్ణా ఒక అద్భుతము కని వస్తిని తెలియ పలికెగాని వినవోయి.

**ద్విపద।** వినువడి శ్రీ కృష్ణ పందెత్త పోయి
కనుకొంటి నొక వింత కన్యకామణులు
చీరలు గట్టున చెలు వొప్పనునిచి
అరయు జలక్రీడ లాడు చున్నారు

కన్నుల పండుగగా చూడు మిపుడు
చెన్నుగా వారిని చార రావయ్య.

**కృష్ణ వచనం.** వినవోయి గోపాలకులార నేనొక వార్త పలుకరించగాని వినరోయి.

**సూ.వ.** అవురా ఈ విధంబున ఆ గోపాలుడు పలుకరించిన వాక్యంబులు విని ఆ గోవిందుడు సంతోష భరితుడ్డై చెలరేంగి పలికే మార్గం.

**దరువు। మాతృక రాగం – ఆది తాళం**

వేలుభళిశే భాసుర గోపాలులార
వేలు వార్తలు నొకటి వింటినోయి
చాలా సంతోషమాయెనోయి గోపాలులారా
చక్కని సఖునవములాయనోయి 1

పందాటలు చాలించరోయి గోపాలులార
ఇందే మీరు కూడుండరోయి అందు
పోయి చూచి వచ్చినోయి గోపాలకులారా
సందడి చేయకు రోయి. 2

**గో.వ.** వినరా కృష్ణ నన్ను కూడా రావద్దంటునావే నే వచ్చి చెప్పక పోతే ఏంచేదురు. నేను కూడ వచ్చెరా నీతో యే కాలవమున్న యెడ బాయక వుండి వమమ్మన

యీ కాల మందు ఇట్లా చేసేది నీకు ధర్మం కాదు నే కూడవచ్చెరా.

**కృ.వ.** వినరోయి గోపాలకులారా మీకు సకలమైన సొమ్ములు ఒయిచ్చి మీకు సంతోషం చేంయిస్తున్నానే వచ్చే పరియంతం ఒయిక్కడ మీరు ఆటలాడుం కొంటు ఉండరోంయి.

**సూ.వ.** అవురా ఈ విధంబున కృష్ణదేవుండు గోపాలకులను అక్కడ ఉంచిన వాడై అంద్యల మువ్వల రవళి మ్రోయ నీకుండా సద్దు అణుచు కొన్న వాడై కన్యకామణులు జలక్రీడలాడె కొలను వద్దకి వచ్చె మార్గం.

**దరువు। మాతృక రాగం - ఆదితాళం**

మువ్వలు గజ్జలు లంద్యలు మ్రోయక బట్టి
కృష్ణుండు పువ్వుబోణుల జారంగ నవుతా వచ్చె.

**సూ.వ.** అవురా ఈ విధంబున కృష్ణదేవుండు వచ్చి కొలనిలో జలక్రీడలాడే గోపకన్యలు యొుక్క వలువలు ఎత్తుకొని ఒక పొన్న చెట్టు పై పొంచియుండు సమయంబున నవరసంబున అంతట ఆవలి కథా సంవిధానం ఏ విధానంటెను. గోపకన్యలు వచ్చి చాలా తడవాయునని పప్పుతివమ్మక్కను అంపించగా కన్యల పిలువ పప్పుతివమ్మక్క వచ్చె మార్గం.

**దరువు।  మాతృక రాగం – ఆదితాళం**

దొప్ప చెవులు గూని వీపును
బొక్కి  నోరును దోని కడుపు దనర
తప్పు చూపులు చూచుచు కన్యల
బిల్వ పప్పుతివ్మక్క వచ్చెను.

**సూ.వ.** ఎవరే యవ్వ యెక్కడ బోచునావే.

**వ.తి.వ.** యెవ్రా పాపడు వూ పడుచులను కానవ్రా.

**సూ.వ.** అవ్వా పడుచులను కానమేని చంకనందున ఉండేది యేంది.

**వ.తి.వ.** పాపండు వూ పడుచులు ఇక్కడ జలక్రీడలకు వచ్చినారు వాళ్ళకు ఫలహారా కొని వాళ్ళను పిలువ వస్తిర.

**సూ.వ.** అవ్వా అవుూట ఇక్కడతే నేను వెూసుకొని వచ్చి కన్యలుండే చోటు నీకు చూపేగాని.

**వ.తి.వ.** ఓరి ! పాడె కట్ట మూట యెత్తుకో వచ్చేమని మూట తీసుకొని పారిపోయే గదవే. వాని పేరేమి.

**ఒకానోకని వచనం:** అవ్వా వాని పేరు పోతేరాకా.

**ముసలిదాని వచనం:** ఓరి పోతేరాకా యియ్యరా మూట యెత్తుకోపోను. ఉల్లాగడ్డ యెది సుంగాణాది పాగ కట్ట యేది.

**సూ.వ.** అవ్వా పోతేనే మూట యింద.

**ముసలిదాని వచనం:** ఓరి పాపండు ఉల్లిగడ్డ పోతే పోయింది మా కన్యలను చూపర.

**సూ.వ.** ఇట్ల పోయి నట్లుండెను ఇట్ల పోయి వెతుక పోవే!

**ము.వ.** ఓసి అళివేణి, ఓసి అంబుజపాణి, ఓసి సుకవాణి, ఓసి ఇదిగోనే, అంజలు ఓసి మీరిల్లాం రంక్కలాండ్లో, చెప్పె గాని వినరే.

**సూ.వ.** అవురా ఈ విధంబున పప్పుతివ్మక్క గోపకన్యల కనుగొని పలికే విధం.

**ప.తి.ద్విపద।** ఆడెదమని వేగ అంగనలార
యీడకు వచ్చి మీరెంత సేపాయ
దిగ్గున మిము తోడి తెమ్మని యనుప
దాగుచు మెల్లనె తరలి వచ్చితిని
జలక్రీడలిక మీరు చాలించరమ్మ
పాలు వొంద నిండ్లకు పోదాము రారె.

**గోపకన్య వచనం.** ఓ యమ్మలాల అదుగో పప్పుతిమ్మక్క పిలువవచ్చిందె యిండ్లకు పోవోద్దటవే.

**మరొక్క కన్యక వచనం.** ఇంట్లో ఏమి ఉన్నది మెల్లనె పోవచ్చును పప్పుతివ్మక్కను ముందుగా పొమ్మందామే.

**కన్యక వచనం.** వినవే పప్పుతివ్మక్క వేమిప్పుడు వచ్చేది లేదు పోవే.

**ముసలిదాని వచనం.** ఓసి రంగులాడ్లల మీరు తల్లిదండ్రుల కింద పడుచులుగారో యిట్ల బిత్తలితో నీళ్లలో పడి ఉంటే మీ త్రికోణాల్లో జలగలు చొచ్చుకోనును నీరు కుత్యపాపములు చొచ్చుకోనును మీరు కంగులాండ్లో మీరు ఇప్పుడు వస్తునారా లేదా మీ తల్లిదండ్రులతో పోయి చెప్పెదను.

**గోప కన్య వచనం.** ఓ యమ్మలార ఈ పప్పుతివ్మక్క పోయి ఇంట్లో చెప్పితే మోసం వచ్చును. శీఘ్రంగాను పోదాం గాని చీరలెత్తుకో రండె.

**వం. గోప కన్య.వచనం.** వినవే యమ్మ మన వలువలు కానవేం.

**సూ.వ.** అవురా ఈ విధంబున ఒక గోపకన్యక గెట్టున వచ్చి చూచినదై తమ వలువలు కానక గోపకన్యకలను జూచి పలికె మార్గం.

**దరువు। మాతృక రాగం - ఆది తాళం**

చీరలు కానవేమే ఓ యమ్మలాల మన
సిగ్గులు బోయె కదనే యమ్మలాల 1

గరివేసను మన వలువలెల్ల అమ్మలాల
సుడిగా లెత్తుకో పాయనెమో అమ్మలాల 2

యెవ్వండ్డైన పొంచియుండి యమ్మలాల
చీర లెత్తుకో పోయెనెమో ఓ యమ్మలాల 3

జలక్రీడ కేలవస్తివేమే యమ్మలాల
వలువలెల్ల ఉంచితివేమే యమ్మలాల. 4

**గోప కన్యకల వచనం.** వినరే ఓ యమ్మలాల మన వలువలు గానమే యేమి చేతామే యింక్క మన వలువలు ఈ వనమందు ఈ పూపోదరిండ్లాను వెదుకుదాం రావె.

**సూ.వ.** అవురా ఈ విధంబున గోపకన్యకలు తమ వలువలు కానక చాలా చింతా క్రాంతులై మరిన్ని ఆ యెుక్క శృంగార వనమందు తమలో తమరు వలువలు వేతేకే మార్గం.

**దరువు। మాతృక రాగం - అటతాళం**

వలువలు కానము వనమందు
జూతాము కన్యలార ఈ యల

మావి కిందను యిప్పుడు
జూతావయిరారె కన్యలార 1
పొదరిండ్ల లోపల పోయి
జూతావు రారె కన్యలార
పదరక ఈ చుట్టు పట్ల
జూతావు రారె కన్యలార 2

**సూ.వ.** అపురా ఈ విధంబున గోప కన్యకలు వలువలు కానక వెదకుచుండు సమయంబున యా శృంగార వనమందు బాలుని అడుగులు కనుంగొని ఒకానొక కన్యకామణి గోపకన్యకల జూచి పలికే మార్గం.

**దరువు। మాతృక రాగం – అటతాళం**

చూతావు రారె కన్యకలార చూతావు రారె
తడయక బాలుని యడుగులు తెలిసెను చూతావు రారె

**ఒకానొక గోప కన్యక వచనం.** వినరే పప్పుతిమ్మక్క ఇదుగోనే బాలును యడుగులు తెలుస్తున్నదే అడవిలోను.

**పప్పుతిమ్మక్క వచనం.** పోవే రంగలాడి కడుపు మండే మాటలాడక అడవిలోనట బాలుండట అడుగులట.

**గోప కన్యక వచనం.** ఛీ గుడ్డి ముండా అవునే చూడవే.

**పప్పు తిమ్మక్క వచనం.** అయ్యో అది అడుగులు కాదే
అడవిలోను అడవిగాడిద పోయ్యింది. అయితే ఇంకా
చెప్పె వినవే.

**దరువు। వర్ణం - పూర్వవతీ**

అడుగుల పద్మరేఖల మరి
యున్నదిదిగో చూతాంరారే 1

**గోపకన్యక వచనం.** ఓ యమ్మ ఇదుగోనే అడుగులలో పద్మ
రేఖల అమరి యున్నది.

**ప.తి.వ.** ఓసె పద్మరేఖలు గాదే అడవి గాడిద
పోయనేదాని వెంట కుక్క తరువముకో పోయి ఆ
గాడిదె అడుగులో కుక్క అడుగు
పెట్టెంది అయితే చెప్పగాని 2

వినవే యాడ ఈ యడుగుల జాడ
పోవుచున్నదో చూతావము రారే. 3

ఈడను వేణు నాదవేమె మోవిన
పడెను చుతావమురారే కన్యకలార 4

**గోవకన్యక వచనం.** ఓ యమ్మ ఈ ముాలను వేణు నాదం వినవస్తుందే.

**ముసిలి వచనం.** ఓసె పోవే బజారి అది వేణు నాదం గాదు యేమినికాదు అడవి గాడిదె ముందరగాను పరిగెత్తి పోంగాను వెనుక పోయిన కుక్క దాని వృషణాలు కరచింది కాబట్టి యూ అడవి గాడిద కూస్తుంది. యింతేకాని అది వేణు నాదం కాదు, యేమిని కాదు.

**గోవకన్యక వచనం.** వినవే యక్కలార ఈ పప్పుతివ్మక తప్ప మరెవరున్ను రాలేదు యిక్కడికి దీని తగిలించుకొని కొడితెదా మన చీరలు వచ్చును. పప్పుతివ్మక్కను కొట్టెది.

**వ.తమ్మక వచనం.** అయ్యో నే నేంచేతునే నన్నేల కొట్టుతున్నారే. మీ చీర లెత్తింది మీ మొగుని లంజ్జ మిమ్ముమన పిలువ వచ్చినందుకు ప్రాయశ్చిత్తమైంది. అయితే నేనును యిట్ల వెదకి వచ్చెదను. పప్పుతివ్మక్క చీరలు వేతకేది. అప్పుడు ఓ శవ్మ కంటినే.

**గోవకన్యక వచనం.** ఏం కంటివే యేం కంటివే.

**వ.తివ్మక్క వచనం.** అయితే చెప్పగాని వినవే.

**సూ.వ.** అవురా ఈ విధంబున పప్పుతివమ్మక్క పొన్న చెట్లు మీదనున్న చీరలు కనుంగొని సంతోషచిత్తురాలై గోప కన్యకలు జూచి పలికే వార్గం.

**ద్విపద। పప్పుతివమ్మక్క**

కన్యకామణులార కలగంటి నేటి
కిని చిన్ని పొన్న యందు మీ చీరలున్నది
గురుతు చీరలను కై కొందురు గాని
గరిమె మీరంగ మీకు గక్కున రారె.

**గోపకన్యక వచనం.** ఓసె యవమ్మ పప్పుతివమ్మక్క చీరలు జూపెను తీసుకొందాము రారె.

**మరొకకన్యక వచనం.** ఓయమ్మ ఆలనే అదుగొనె నా చీర.

**గోప కన్యక వచనం.** ఓసమ్మ మెుగవాండె కన్యలు కొలనీలో దాగి వుండేది.

**సూ.వ.** అవురా ఈ విధంబున పప్పుతివమ్మక్క గోప కన్యలకు వలువలు జూపె గనక గోపకన్యలు తమ వలువలు గురుతు జూచెటప్పుడు కృష్ణుని కనుంగొని లజ్జ చేతను కొలనులో దాగివున్న యంత దనంత్తరంబున యా కృష్ణ దేవుడు పప్పుతివమ్మక్క తన్ను చూపిచ్చెననీ కోపం చేతను పొన్న చెట్టు దిగి వచ్చి పప్పుతివమ్మక్క కట్టుక

వుండె గంత దాచుకొనిపోగ పప్పుతిమ్మక్క పలికిన విధము.

**వ. తిమ్మక్క వచనం.** ఓసే యమ్మ ఓ శమ్మ నే నేంజేతునే. నే ఈ వడుచులను పిలువ వచ్చి యిట్ల అనుభవించ్చెందుకు వుండెను.

**గోపకన్యక వచనం.** పప్పు తిమ్మక్క ఏందే.

**వ. తిమ్మక్క వచనం.** చెప్పగాని వినరె.

**దరువు। పప్పుతిమ్మక్క**

గంత దాచుకో పోయెనె తందనాన
కృష్ణుండెత్త మోసము జేసెనె తందనాన 1
వక్కలాకుల తిత్తిపాయె తందనాన
మొలను చెక్కిన పొగ చుట్ట పాయె తందనాన 2
కింద మీదు యెుకవమాయె తందనాన
నేను ఇందు యేల వచ్చిదినే తందనాన 3
పుట్టిన లాగై తేనే తందనాన గుట్టు బట్ట
బయలాయగదె తందనాన. 4

**వ. తిమ్మక్క వచనం.** అయ్యో నేనేంజేతునే మొలనున్న పొగ చుట్ట పోయెను ఉల్లిగడ్డా పాయెను అదుగో కింద

మీదుం యాకవెన్నై ఈగేలు వెూసరుం చుంది యేర
కృష్ణా నా గంత యాల కొంటివిరా గంత యియ్యరా.

**కృష్ణ వచనం.** ఛీ వెఱ్ఱీ ముండా నీవడిగితే యిస్తునా వాళ్ళను వచ్చి యడుగ వునవే.

**వ.తి.వచనం.** అయ్యో బజారి రంగులాండ్లాల మిమ్ము పిలువ వచ్చినందుకు ఈ వసవెన్నైతినే మీరు కృష్ణుని అడిగి మీ చీరలను తీసుకొని నా గంత్తాను తీసి యియ్యండి.

**సూ.వ.** అవురా ఈ విధంబున యా గోపకన్యకలు కొలనులో కొంత తడవు దాగి యుండి వప్పుతిమ్మక్క వాక్యంబులు విని బయలుదేర సంకోచపడి కొలనులో నుంచి కృష్ణ దేవుని జూచి పలికిన విధము.

**గోప కన్య దరువు। వూతృక రాగం –ఆదితాళం**

కొలనులో మేమెంత సేపు కొంకుచును
వుందువుము వలువలను దయసేయురా
ఓరోరి కృష్ణ వలువలను దయసేయురా 1

సరిగాదుర వూ వంటి తరుణులను యెంచేది
నీకు చీర లిచ్చి పొమ్మనవేర వోరోరి
కృష్ణ చీర లిచ్చి పొమ్మన వేర. 2

**గోప కన్యక వచనం.** ఓరి కృష్ణ మమ్మెమ్మలే దేవుడవు మా వలువలియ్యర.

**కృష్ణుని యచనం.** వినవే గోపకన్యకలార మీరు కొలనులో నుండి చీరలడిగితే యిచ్చేది లేదు వొకరొకరుగాను గట్టుగు వచ్చి యడికితే యిచ్చెదను.

**గోప కన్యక వచనం.** ఏమాయెర్యేరా.

**ప.తి. వచనం.** ఏరా కృష్ణ మాతోనుండుకొని మమ్మలను ఎన్ని పాట్ల పడుతున్నావము చీరలిచ్చి పోరా దొర.

**కృష్ణుని యచనం.** పోవేముసలి ముండా వాళ్ళు ఒకరొకరుగా గట్టుకు వచ్చి అడిగితే యిచ్చెనె.

**ప.తి. వచనం.** ఓ సళివేణి అంబుజపాణి గట్టుకు పోయి చీరలడుగ రావే.

**ఒక గోప కన్యక వచనం.** ఓ యమ్మ సిగ్గొతుంది దాన్ని పొమ్మను చున్నానే.

**సూ.వ.** అవురా ఈ విధంబున గోపకన్యకలు కృష్ణ దేవుని కొలను వెలువడి వచ్చి వలువలడుగ మనంగా ఆ గోపకన్యకలు సిగ్గు బడి తమలో తాము పలికె విధము.

దరువు। జలజాక్షిరో నీవు కొలను గట్టుకు
పోయి వలువలడుగ వమ్మ.

అన్య. చెలియరో గట్టుగు పోవ తనగు చాల
సిగ్గొచున్నది గదే.

అన్య. చిగురాకు బోణి నీవైన గెట్టుగు పోయి
చీరలడుగవమ్మ.

అన్య. మగవాడు యెదుట నుండంగ నన్ను పొమ్మన
తగునటవె నీకు.

అన్య. గట్టి కనకాంగి కోకలు నీవైన గరివెం నడుగవమ్మ.

అన్య. గట్టుగు నేనెట్టు బోవుదు నా గుట్టుబట్ట
బయలౌ గదవే.

**గోపకన్యక వచనం.** వినవే పప్పుతివమ్మక్క తనకు గట్టుకు పోయెట్యట్టందుకు సిగ్గొతుంది. నీవే పోంయి అడిగి తీసియ్యవే.

**ప.తి. వచనం.** అయ్యో నేనెంజేతునే అదుగో నల్ల గతమీదే నల్లగ జానెడు పిన్నవాండు చూచెదెట్లు యిక మీదు గడ్డంబు డంప్పెంచు కొని యిదిగోకావేటి నాయడు నామతి అర్థం చేసుకొని వస్తున్నాడు అదిగో దొడ్డయ్య

స్నానం చేయ వస్తున్నాడు కృష్ణంభట్ల కొడుకు వెంకటపతి సూర్య నమస్కారాలు చేయ వస్తునాడు అప్పుడు సిగ్గు చేటుగా వీడు ఒకడు చూస్తినేమి చూచి పోని ఊరకే బయట పోయి అడగండె.

సూ.వ. అవురా ఈ విధంబున పప్పుతివ్మక్క వార్తలు విని ఆ కన్యకామణులలో ఒక కన్యకామణి మరునిల్లు తామర పత్రముతోను మరుగు చేసుకొన్నదై. కొలను వెలువడి వచ్చి కృష్ణదేవుణ్ణి జూచి తన వలువలు అడిగే విధము.

**దరువు। మాతృక రాగం - ఆదితాళం**

చీరలు దయ చేయర చిన్ని కృష్ణా యీ
వేళ మేము ఏట్చేది నీకు సరి కాదుర. 1

**కృష్ణని ప్రత్యుత్తరం -**

తరుణిరో నీ మరునిల్లు తామర పత్రము చేత
మరుగు చేయక చీర యివ్మనవే యిచ్చెను. 2

**కన్యక ప్రత్యుత్తరం -**

కట్టిన తామర పత్రము గక్కున తీసిన
తన గుట్టెల యీవేళ బట్ట బయలౌర. 3

**కృష్ణుని ప్రత్యుత్తరం** -

బట్టబయలౌతున్నది పణతి యిట్లు చేయక
వట్టి మాటలాడితే వలువలు యియ్యనే

**సూ.వ.** అపురా ఈ విధంబున యా కృష్ణదేవుండు మరునింటి మీది తామర పత్రం తియ్యమన్న వాక్యంబులు విని యా కన్యకాణి సిగ్గు చేత పొంచి పొన్నచెట్టు మరుగున నుండు సమయంబున మరొక కన్యకామణి గట్టుకు వచ్చి మరునిల్లు కరంబున మరుగు చేసుకొని కృష్ణుని చూచి వలువలు అడిగె విధము.

**దరువు। మాత్రక రాగం - ఆదితాళం**

రట్టెల చేసేవురా నా వలువలీర చిన్ని కృష్ణా 1

**కృష్ణుని ప్రత్యుత్తరం** -

యెట్టైన నీ వలువలిచ్చెదను వద్దకు
రావె ముద్దు గుమ్మ. 2

**కన్యక ప్రత్యుత్తరం** -

వద్దికి వచ్చెగాని వలువలు దయ
సేయరా చిన్ని కృష్ణా 3

**కృష్ణుని వచనం.** కన్య మరునింటి మీది కరము
తీసి అడుగవే ముద్దు గుమ్మ. 4

**కన్యక వచనం.** నీకే మాయరర.

**సూ.వ.** అపురా ఈ విధంబున యనా కృష్ణదేవుండు
మరునింటి మీది చేయ్యి దీసి అడుగమన్న వాక్యంబు
విని యా గోపకన్యక సిగ్గు చేత ఒక పూపోదరిండ్ల
మరుగు చేసుకొనుండు సమయంబున మరొక
కన్యకామణి కొలను వెలువడి వచ్చి కృష్ణదేవుని జూచి
పలువలు అడిగె విధము.

**దరువు। మాత్రుక రాగం – అటతాళం**

అయ్యయ్యో నన్నింత్తను చిన్ని కృష్ణుండు
ఆగడాల చేసేవుర చెయ్యెత్తి మొక్కెను
సిగ్గు లయ్యర నా చీరలియ్యర ఊరకే. 1

**కృష్ణుని ప్రత్యుత్తరం** –

సిగ్గు లేలనే నీకు కన్యకామణి చిన్న వాడను
గాదటె యెగ్గుగ నెంచక యెలువడి రావె
నేనెవడను నీ వాడనే 2

**కన్యక ప్రత్యుత్తరం** –

వెలువడి వచ్చితెను నా మానము వెలయు
బయలౌగదర కలంగుచు నేను బిత్తలి
నెట్లు వత్తుర వలువను దయ సేయరా 3

**కృష్ణుని ప్రత్యుత్తరం** –

చెలియరో వినవే నా వద్దకి వచ్చి చేత్తులెత్తి
మొక్కవే పొలుపు గని మంచి చీర నే
నిప్పుడు పొందుగ నిచ్చెదనే 4

**కన్యక ప్రత్యుత్తరం** –

చిగిలికాడ వినర నేను రెండు చేతుల
మ్రొక్కెనుర వొకచేత మరుని మందిరమును
మూసుకొని ఒక చేత మ్రొక్కెనుర 5

**కృష్ణుని ప్రత్యుత్తరం** –

సుదతిరో వినవే నీ మరునిల్లు చూచితే
కాదటె వదలక రెండు చేతుల మ్రొక్కినా
గాని వలువలియ్యనే నేను 6

**గోపకన్యక వచనం.** నీకే మాయర.

**సూ.వ.** అవురా ఈ విధంబున కృష్ణదేవుడు రెండు చేతులు
యెత్తి మొక్కతే గాని వలువల నిచ్చేది లేదన్న వాక్యంబులు
విని యా గోపకన్యకలందరు కూడుకొని కృష్ణదేవుని
బెదరించి పలికే విధము.

**దరువు। మాత్ృక రాగం - అటతాళం**

ఇక్కడికి వుుచ్చువలె యింత
బయువు లేక ఎక్కడనుండి వస్తివిర
ఓరోరి కృష్ణ ఎక్కడనుండి వస్తివిర 1

వచ్చితె నేవూయూరా వూ వలువ
లెత్తుకో పోవ ఉచ్చిత వుటర నీకు
ఓరోరి కృష్ణ ఉచ్చిత వుటరా నీకు 2

కల్లరిడావూతో యింతా గారుడ వేల
వేువు చల్లంబో కన్యలు కాదటర ఓరోరి
కృష్ణ చల్లంబో కన్యలు కాదటర 3

**గోపకన్యక వచనం.** ఓరి కృష్ణా వూవంటి కన్యల ఏడ్చేది నీకు వెుురగాదు. వూ వలువలు ఇచ్చి పొవ్మునర.

**కృష్ణుని వచనం.** వినరే గోపకన్యకాల్లార రెండు చేతులు యెత్తి వెుుక్కినా గాని మీ వలువల ఇచ్చేది లేదే.

**గోపకన్యక వచనం.** వినవే పప్పుతివ్మక్క రెండు చేతులు యెత్తి వెుుక్కితే గాని యియ్యడె పంచువాడు.

**ప. తివ్మక్క వచనం.** వినరే కన్యకాలార రెండు చేతులలో

మొక్కితే మీ సొమ్ము ఎంబోతుంది ఊరకా మొక్కి మీ చీరలు తీసుకొని నా గంతాను తీసియ్యవే.

**గోపకన్యక వచనం.** వంచిది రెండు చేతులు యెత్తి మొక్కినప్పటికిన్ని చీరలియ్యకుంటె యెట్లగు ఒడంబడికె చేసుకోరావే.

**పప్పుతిమ్మక్క వచనం.** ఓరి కృష్ణ ంయిట్ల యెంలర యెడ్పింస్తున్నావు. మొక్కతెదా చీరలిచ్చెవా ?

**కృష్ణ వచనం.** చీ వెఱ్ఱి ముండ మొక్కమనవే చీరలిచ్చెగాని.

**సూ.వ.** అవురా ఈ విధంబున గోపకన్యకలు రెండు చేతుల మొక్కితే గాని వలువలియ్య వొప్పననంగా నిర్లజ్జలై కృష్ణదేవుని కెదురుగా గోపకన్యలు రెండు చేతుల పొడవుగా నెత్తి మొక్కె విధము.

**దరువు। మాతృక రాగం - పూర్వి ఆదితాళం**

మొక్కేము మొక్కేముర వో ముద్దుల కృష్ణ
నీచే చిక్కితిమి చిక్కితిమి యికనైన మా
చీరలియ్యరా రెండు చేతుల 1
పొద్దు పోయరా యిండ్లకు బోవలె మా
చీరలీయ్యర టద్దయు యికనైన మాపై దయ
వుంచు స్వామి గడు మొక్కేము 2

**సూ.వ.** అవురా ఈ విధంబున పలికిన గోపకన్యకలు వాక్యంబులు విని కృష్ణదేవుండు వారల జూచి పలికే వార్గం.

**కృష్ణుని ద్విపద।** కలంగ నేటికి రారె కన్యకలార
చెలంగి మీ వాండను చిన్ని కృష్ణుడను
అరయంగ నన్ను పెండ్లాడితిరేని
యిరవంద చీరల నిచ్చెద నిపుడు.

**కన్యకల వచనం.** వినవే పప్పుతిమ్మక్క వెట్టి ముండా ముందర రెండు చేతులు పొడవుగా యెత్తి మొక్కితే చీరలు తీసి యిచ్చేవంటివే యిప్పుడు పెండ్లాడ వమనచున్నాడే వెట్టి ముండా నీవు చేసిందంతా విషమవెయ్యియున్నది. అని చెప్పి గోపకన్యకలు పప్పుతివ్మక్కను తగిలించుకొని మొత్తేది.

**ప. తి. వచనం.** వినవే కన్యకలార కృష్ణదేవుని పోయి యడిగి వచ్చెగాని నిలువరె.

**ప.తి. వచనం.** కృష్ణా ఈ సబాసవాలిన వాడ ముందర చెప్పింద్దేంది తిరిగి వాండ్లను పెండ్లాడవమనె వెందిర అటువంటి ఆడుతోడ పుట్ట లేదా. యిట్ల అబలల ఏవార్చుట నీకు సరికాదుర.

**కృష్ణుని వచనం.** పోవే వెట్టి ముండా పెండ్లాడితె గాని యిచ్చేది లేదు పోవె.

**సూ.వ.** అవురా ఈ విధంబున కృష్ణదేవుండు పలికిన వాక్యంబులు విని పప్పుతిమ్మక్క కన్యకలను చూచి పలికె విధవు.

**వ. తి. దరువు। మాతృక రాగం – ఆది తాళం**

యిప్పుడె పెండ్లాడెవని వొప్పరె మీరు.

**కన్యకలు.** తప్పు వూటలేల వుుసలిదాన నీవు పోవే.

**వ. తి. వచనం.** వినరే కన్యకలార పెండ్లాడితే గాని తీరదు. యేల ఆలస్యం చేసెరు వొప్పరె.

**కన్యకలు వచనం.** చీ వెట్టీ ముండా యేమి మాట్లాడుచున్నావు చీ పోవే.

**వ. తి. వచనం.** వినరా కృష్ణా వాళ్లు పెండ్లాడ వొప్ప లేదు. వాళ్ళ చీర యియ్యరా.

**కృష్ణుని వచనం.** వెట్టీ వుుండా తారువూరుగాను యిక్కడ వచ్చి మొరగక పెండ్లాడితే గాని చీరలిచ్చేది లేదు పోవే.

**సూ.వ.** అవురా ఈ విధంబున పలికిన పప్పుతివ్మక్క వాక్యంబులు విని కృష్ణదేవుండు దిక్కరించంగా పప్పు తివ్మక్క కన్యకలను చూచి పలికే విధవు.

**దరువు। వర్ణం – పూర్వ వత్**

అప్పప్ప పెండ్లికి వొప్పక అతడు చీరలియ్యడే మీకు.

**సూ.వ.** అవురా ఈ విధంబున కృష్ణదేవుని పెండ్లాడవుని పప్పుతివ్మక్క వాక్యంబులు విని గోపకన్యలు తవులో తవురు ఆలోచన చేసుకొనె విధవు.

**గో.క. వచనం.** వినరే కన్యకలార కృష్ణ దేవుని వునవు పెండ్లాడవుని వొప్పితే ఈ పప్పుతివ్మక్క వున యింటివాళ్ళతో పోయి వొప్పించును. అందువల్ల పప్పు తివ్మక్క పోయి అందరి వుుందర పెండ్లాడదానికి వొప్పవుని చెప్పుదావు.

**గో.క.దరువు। మాత్రుక రాగం - ఆదితాళం**

పప్పుతివ్మక్క వొప్పితే వేవు వొప్పెదవు.

**వ. తి. వచనం.** వినరే కన్యకలార నన్ను పెండ్లాడితే చాలును. నేనిప్పుడే పెండ్లాడే గాని మీవలే నేనేమి సిగ్గు పడుదునా. ఎంతనైతిని అంతనైతిని నూరు మొగండ్లకు తల్లి నైతిని. నేనేమిసిగ్గు పడుదునా నానా సిగ్గే.

**సూ.వ.** అవురా ఈ విధంబున పప్పుతివ్మక్క కన్యకల వాక్యంబులు విని కృష్ణ దేవుని చూచి పలికే విధవు.

**దరువు। మాత్రుక రాగం - ఆదితాళం**

గంత యిచ్చి చిన్న కృష్ణ గక్కున నన్ను
పెండ్లాడర 1

**కృష్ణుని ప్రత్యుత్తరం** – గంత యియ్యనే
వెట్టిదాన యిక్కడికి రావే. 2

**ప. తి. వచనం** – చక్కని దానర నన్ను
సైగగా పెండ్లాడర 3

**కృష్ణుని** – బొక్కి నోటి తొత్త నీవు పోవే యావల 4

**సూ.వ.** అపురా ఈ విధంబున పలికిన కృష్ణదేవుని వాక్యంబులు విని పప్పుతిమ్మక్క కన్యకలను జూచి పలికే విధం.

**దరువు**। పడుచులార కృష్ణునినే బాగుగ పెండ్లాడ
మంటె బడుగుయని వాడు నన్ను పరగ తిట్టెనే 1

**ప. తి. వచనం.** వినరే కన్యకలార వాన్ని పెండ్లాడవంటే బోక్కి నోటి తొత్త నిన్ను బడుగు వయుండది నన్ను తిట్టుచున్నాడు నా మీద నేరం లేదు నేనైతే యొప్పితిని వాడు నన్ను పెండ్లాడ వొప్పనంట్టున్నాడు. మీరు పెండ్లాడి మీ చీరలు తీసుకొని నా గంతను తీసి యియ్యండె.

**గోపకన్యక వచనం.** వినరే కన్యకలార పప్పుతిమ్మక్క వొప్పెను యికవమనకు భయమువు లేదు. యిక మీద ఈ

పప్పుతివమ్మక్క మాట నమ్మ పని లేదు మన మందర
మును కృష్ణుని వద్దకి పోయి మాటలాడు కొందాం గాని
రావె.

**తక్కిన కన్యకల వచనం.** మహా సంతోషమాయెను ఆ రీతి
గానే కృష్ణునితో మాట్లాడు కొందాము రావె.

**సూ.వ.** అమరా ఈ విధంబున యూ పప్పుతివమ్మక్క
వాక్యంబులు కన్యకలు విశ్వసించ లేక కృష్ణదేవుని జూచి
పలికె విధము.

**దరువు। మాతృక రాగం – ఆదితాళం**

యెటువలె పెండ్లి కొప్పుదుమర
మాయింటివారు వింటె మోసమర 1

**కృష్ణ వచన దరువు –**

యిటు యెవ్వరు వున్నారు యాల భయము
వొక్కింత కూడి వుందాము రారె 2

**కన్యకల ప్రత్యుత్తర దరువు –**

ఘట్టిగ మము కన్యల నిట్లు చెరిపితె
చుట్టాలెవరైన పెండ్లాడుదుర 3

**కృష్ణుని ప్రత్యుత్తరం -**

చుట్టవము తన కంటె సుదతులార
యెవరె మీకు ఘెట్టిగ నొప్పరె మీరు 4

**సూ.వ.** అవురా ఈ విధంబున యీ కృష్ణదేవుండు పలికిన వాక్యంబులు విశ్వసించక యీ గోపకన్యకలు సందేహవము చేత మరిన్ని కృష్ణదేవుని జూచి పలికే విధము.

**దరువు। మాతృక రాగం - ఆదితాళం**

యిప్పుడిట్ల చెరిపి పొమ్మంటె మేమెందుకు
వొప్పము పెండ్లాడితె వొప్పెముర. 1

**కృష్ణుని ప్రత్యుత్తరం -**

తప్పదె నామాట వొప్పరె కన్యలార యిప్పుడే
గందర్వ వివాహము జేసుగొనెనె. 2

**కృష్ణ దేవుని వచనం.** వినరె కన్యకలార నా మాట లెల అవిశ్వాసము గావించెదరు ఆ కన్యలను గందర్వ వివాహం చేసుకొనుచున్నాను వివాహానికి వొప్పరె.

**సూ.వ.** అపురా ఈ విధంబున కృష్ణదేవుడు గంధర్వ వివాహంబు చేసుకొనె నని కన్యల జూచి పలుకంగా కన్యకా మణులు చాలా సంతోష చిత్తులై కృష్ణదేవుని జూచి పలికె విధము.

**దరువు। మాతృక రాగం – ఆదితాళం**

చిన్ని కృష్ణా నిన్ను మేము చలంగి పెండ్లాడెము
గాని మన్నించి మా చీరలియ్యర వోరోరి కృష్ణా 1

కన్నులానర యీ మాట కల్లగాదు నిజమౌర
వెన్నుండా మా చీరలియ్యర ఓరోరి కృష్ణ 2

వేడుక మీర మనము కూడి వుందాము
గాని జాడగ మా చీరలియ్యర ఓరోరి కృష్ణా 3

**గోపకన్యక వచనం.** ఓరి కృష్ణ మనం సంతోషముగాను కూడి వుందాము గాని మా వలువలు మాకు యిప్పించర.

**కృష్ణ వచనం.** వినరె కన్యకలార వొకరొకరుగా వచ్చి మీ చీరలు గురుతు చెప్పి తీసుకో పొండె.

**సూ.వ.** అపురా ఈ విధంబున కృష్ణదేవుండు యీ కన్యకల చీరలు గురుతు చెప్పి తీసుకొని పొమ్మనంగా యీ కన్యకలు సంతసిల్లి కృష్ణదేవున్ని జూచి తమ చీరలు గురుతు చెప్పె మార్గం.

**దరువు। మాత్రుక రాగం - ఆదితాళం**

బంగారంచుల చీరరా ఓ చిన్ని కృష్ణ

నాది పొగడ పూల రవికెర ఓ చిన్ని కృష్ణా

**కృష్ణ వచనం.** అయితే యిందవే చీర.

**గోప కన్యక వచనం.** తేర కృష్ణ.

**కృష్ణ వచనం.** ఇచ్చేది లేదు పోవె.

**సూ.వ.** అవురా ఈ విధంబున కృష్ణ దేవుండు గోపకన్యకలు చీర యిచ్చెవమని యియ్యకె జాపు సేయుచుండఁగా యా గోపకన్యకలు కృష్ణుని జూచి పలికె విధము.

**గోపకన్యక దరువు। మాత్రుక రాగం - ఆదితాళం**

చీర యిచ్చె వమని చేతులెత్తి అడుగవమని

చీర యియ్యక పరిహాసకము చేసేద వేలరా 1

**కృష్ణుని ప్రత్యుత్తరం-**

మీరి పరిహాసకము కోరి చేయ వచ్చి నాను

ఈ రీతి పలికె నద్యాల వారిజాక్షిరో 2

**గోపకన్యక ప్రత్యుత్తరం-**

నీ పరిహాసకము చాలును నా చీర యియ్యర.

**కృష్ణ వచనం.** ఇదిగో చీర తీసు కోవే.

**మరొక కన్యక వచనం.** ఓరి కృష్ణ దాని చీర యిస్తివే నా చీర యియ్యర.

**కృష్ణ వచనం.** నీ చీరకు గురుతెందే.

**గోపకన్యక వచనం.** చెప్ప గాని వినర.

**అన్యకన్యక దరువు - వర్ణం - పూర్వ పతీ**

సరిగంచుల చీరరా ఓ చిన్ని కృష్ణా నాది
మెరుగైన పురుస రవికెర చిన్ని కృష్ణా

**అన్య** - నిండుచెంగావి చీరరా చిన్ని కృష్ణా నాది
నిగ్గు బంగారు రవికెర చిన్ని కృష్ణా

**అన్య** - పగడ పూల చీరరా వో చిన్ని కృష్ణా నాది
సొగసైన పూల రవికెర చిన్ని కృష్ణా

**వ. తి. వచనం.** వినర కృష్ణ అందరి చీరలున్ను యిస్తువే నా గంత యియ్యర.

**కృష్ణ వచనం.** ఛీ వెట్టి ముండా కంబళి కట్టుకొన్నావె నీకు గంత యేమిటికె.

**వ. తి. వచనం.** అయ్యో అది కంబళి కాదుర శరీర మందు పుట్టిందెర అందరి కిన్ని చీర యిస్తివే నా యొక్క గంతను యియ్యర.

**కృష్ణ వచనం.** ఛీ వెఱ్ఱి ముండా యిచ్చేది లేదు పోవె.

**సూ.వ.** అవురా ఈ విధంబున యా కృష్ణ దేవుండు గోప కన్యకల చీరలు యిచ్చినవాడై పప్పుతిమ్మక్క యొక్క గంత యియ్యరే పరిహాసకము జేయు సమయంబున నంతట నావలి కధా సంవిధానంబెవిధాన నంటెను యా పప్పు తిమ్మక్క మొగడైన పుల్యాకుల యెల్లం భట్లు తన కుమార వర్గంబులతో గూడి స్నానం చేసేటట్టుగాను స్వేఛగాను కొలను తీరంబునకు వచ్చె మార్గం.

**దరువు। మాతృక రాగం - ఆదితాళం**

పంచాంగము చాత బట్టి పట్టెవర్ధనము
బెట్టి యెంచంగా పురోహితుండు
యెతెంచ్చెను యిపుడు.

**వ. తి. వచనం.** ఓరి కృష్ణ మా యింటాయన వచ్చినాడు నా గుట్టు యెల చెరుపుచున్నావు యికనైనాను గంత యియ్యర.

**చిన్న భిక్షాలు వచనం.** ఓ శమ్మ యిక్కడ యెలనె ఉన్నావు నాయన్న వచ్చి గుంట కట్టున స్నానానికి కాచుకో వున్నాడు నిన్ను పిలుచుకో రమ్మనేను నీవు రావే. వోరయ్య యిదిగో వుంది మనమ్మ యిక్కడికి రార.

బ్రాహ్మణుని వచనం– ఓసి భ్రష్టు ముండమోపి ఉదయానికి రెండు త్రాసులు ఉండగానె నేను వచ్చి కాచుకొని ఉండేదేమి యింత సేపు నీవు మిండగాండ్లను వెదుక్కొ నెందుకు పోతివే.

వ. తి. వచనం. ఓరి చిన్న భిక్షాలు యిక్కడ రావొద్దని అక్కడనె ఉండ మనర మీ అయ్యను బిత్తలితోనున్నాను.

చిన్న భిక్షాలు వచనం. ఓరయ్య మనమ్మ కంబళి కట్టుకొని నిలుచుకొని ఆ చెట్టు మీదనే నున్న గంత యియ్యరా అని అడగుచున్నాడు.

బ్రాహ్మణి వచనం– ఓసి ముండమోపి నే పిలువంగా పిలువంగానె మిండణితో మాటలాడు చున్నావే.

వ. తి. వచనం. లేదు అదిగో మన గోపకన్యలు జలక్రీడలాడ వచ్చినారె వారల తోడుకొరమ్మని వారల తల్లి దండ్రులు నన్ను పంపించినారు. కాబట్టి నే వారల పిలువ వస్తిని ఆ కన్యకామణులందురున్ను వలువలు తీసి గట్టున ఉంచిన వారలై జలక్రీడ చేయుచుండిరి. ఆ సమయమందు కృష్ణుండనె వాడు కట్టుకు వచ్చి వారలు వలువలంత్తాను యెత్తుకొని పొన్నపై కూర్చుండెను. ఆ గోపకన్యలను పిలిస్తిని వారలు చీరలు కానమని

